Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్


**విలేకరులు కావలెను**

సత్య మేవ జయతే తెలుగు దినపత్రికలో పనిచేయుటకువిలేకరులు కావలెను..వికారాబాద్.జిల్లా వ్యాప్తంగా వికారాబాద్ మండలం దారుర్, పరిగి, నియోజకవర్గం. పూడూర్. నవాబ్ పేట్. మర్పల్లి. కొడంగల్. కోట్ పల్లి. బంటారం.తాండూర్. నియోజకవర్గం. ప్రతి మండలంలో పనిచేయుటకు యువతి యువకులు కావలెను. కొత్త వారికీ మరియు. అనుభవం ఉన్న వారికీ అవకాశం ఇవ్వబడును. టైమ్ పాస్ కోసం ఫోన్ చేయవద్దు.. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.

1.జె. భాస్కర్. సత్యమేవ జయతే తెలుగు దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్.

2.వికారాబాద్ జిల్లా. స్టాఫ్ రిపోర్టర్ కిందొడ్డి.

అంజయ్య ఫోన్ నెంబర్ 9573042872...



సంపుటి : 01 సంచిక : 212 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ శనివారం 23-08-2025 పేజీలు :12 వెల :2/-


## కేసీఆర్ పాలనను, ఇప్పటి పాలనను పోల్చుతూ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్ : తెలంగాణలో నెలకొన్న ఎరువుల కొరతపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధికార కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తమ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఎంతో ముందుచూపుతో వ్యవహరించి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూశారని, కానీ ప్రస్తుత పాలనలో అన్నదాతలు రోడ్డెక్కే దుస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో యూరియా బస్తాల కోసం రైతులు వ్యవసాయ సహకార సంఘాల వద్ద బారులు తీరుతున్నారని, ధర్నాలు చేయాల్సిన పరిస్థితులు దాపురించాయని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ పాలనలో ఒక్కసారి కూడా రైతులు ఎరువుల

మిగితా 2లో

- ఎరువుల కొరతపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించిన కేటీఆర్
- కేసీఆర్ హయాంలో రైతులు ఏనాడూ రోడ్డెక్కలేదన్న కేటీఆర్
- యూరియా కోసం కేసీఆర్ ప్రత్యేక ప్రణాళికలు వేసేవారని వెల్లడి ప్రస్తుత ప్రభుత్వ అసమర్థత వల్లే రైతులకు కష్టాలు అని ఆరోపణ
- రైతులను ఇబ్బంది పెట్టేవారి పతనం ఖాయమంటూ హెచ్చరిక

## జైల్లో ఉన్న పీఎం, సీఎంలను తొలగించే బిల్లు.. కేజ్రీవాల్ అంశాన్ని ప్రస్తావించిన అమిత్ షా



2లో

- జైల్లో ఉన్న మంత్రులను తొలగించేందుకు కేంద్రం కొత్త బిల్లులు
- ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ వల్లే ఈ చట్టాలు తేవాల్సి వచ్చిందన్న అమిత్ షా
- కేజ్రీవాల్ రాజీనామా చేసి ఉంటే ఈ బిల్లులు అవసరం అయ్యేవి కాదని స్పష్టం
- జైలు నుంచి ప్రభుత్వాన్ని నడపడాన్ని దేశ ప్రజలు కోరుకుంటారా అని ప్రశ్న
- రాజ్యాంగ నిర్మాతలు ఇలాంటి పరిస్థితిని ఊహించలేదని వ్యాఖ్య
- ప్రజాస్వామ్యంలో నైతికతను కాపాడటం అందరి బాధ్యత అని సూచన

# నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు భేటీ..

## ఏపీకి రూ.5,000 కోట్లు కావాలని విజ్ఞప్తి

- ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం చంద్రబాబు భేటీ
- ఏపీకి అదనంగా రూ.5,000 కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి
- పెండింగ్‌లో ఉన్న మూలధన ప్రాజెక్టుల కోసం ఈ నిధులు కోరిన సీఎం
- రాష్ట్రాల ప్రత్యేక సహాయ పథకం కింద సాయం అందించాలని అభ్యర్థన
- గతంలో ఇదే పథకం ద్వారా రాష్ట్రానికి రూ. 2,010 కోట్లు వచ్చాయని వెల్లడి

**అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తన ఢిల్లీ పర్యటనలో భాగంగా నేడు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న కీలక ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు అదనంగా రూ.5,000 కోట్ల ఆర్థిక సహాయం అందించాలని ఆయన కేంద్ర మంత్రిని కోరారు. ఈ మేరకు ఆయన ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. రాష్ట్రాల మూలధన పెట్టుబడుల కోసం కేంద్రం అందిస్తున్న ప్రత్యేక సహాయ పథకం కింద ఈ నిధులను కేటాయించాలని చంద్రబాబు తన వినతిపత్రంలో పేర్కొన్నారు. గతంలో ఇదే పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు రూ.2,010 కోట్లు మంజూరైన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో నిలిచిపోయిన ప్రాజెక్టులను తిరిగి ప్రారంభించి, అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి ఈ అదనపు నిధులు అత్యవసరమని ఆయన వివరించినట్లు తెలిసింది. ఈ ప్రత్యేక నిధులతో పాటు, రాష్ట్రంలో చేపట్టబోయే పలు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు కూడా కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా అండగా నిలవాలని ముఖ్యమంత్రి అభ్యర్థించారు.**



రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కేంద్ర సహకారం ఎంతో కీలకమని ఆయన ఈ సందర్భంగా నొక్కిచెప్పారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఈ సమావేశంలో చంద్రబాబుతో పాటు కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయ మంత్రి పెమ్మ సాని చంద్రశేఖర్, ఎంపీలు మాగుంట శ్రీనివాసులురెడ్డి, లావు శ్రీకృష్ణదేవరాయలు కూడా పాల్గొన్నారు.

**కృష్ణా, గోదావరి నదుల్లో వరద ప్రవాహాలపై సీఎం చంద్రబాబు సమీక్ష**

గోదావరి, కృష్ణా నదులకు ఎగువ నుంచి వస్తున్న భారీ ప్రవాహాలు, వరదల పరిస్థితిపై సీఎం చంద్రబాబు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఢిల్లీ నుంచి సీఎస్ కె.విజయానంద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాలతో పాటు ఇతర ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా తాజా పరిస్థితులపై సీఎం ఆరా తీశారు. రెండు నదులకు వస్తున్న వరద ప్రవాహాలు, పలు ప్రాంతాల్లో నీట మునిగిన పంటలు, నివాస సముదాయాలకు సంబంధించి అధికారులు సీఎంకు వివరించారు. కృష్ణా నదికి ఎగువ నుంచి వస్తున్న ప్రవాహాలతో శ్రీశైలం నుంచి 5.20 లక్షలు, నాగార్జున సాగర్ నుంచి 4.32 లక్షలు, పులిచింతల నుంచి 4.07 లక్షలు, ప్రకాశం బ్యారేజ్ నుంచి 4.53 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. గోదావరి నదిలోనూ భారీగానే వరద ప్రవాహం వస్తోందని, ప్రస్తుతం ధవళేశ్వరం బ్యారేజ్ నుంచి

మిగితా 2లో



# అవినీతిపై సరికొత్త అస్త్రం..

2లో

## - జైలు నుంచి ఫైళ్లపై సంతకాలు చేసే రోజులు పోయాయి: ప్రధాని మోదీ

- అవినీతిపై కొత్తగా తెచ్చిన మూడు బిల్లులను సమర్థించిన ప్రధాని మోదీ
- తీవ్ర ఆరోపణలతో అరెస్టయితే 30 రోజుల్లో బెయిల్ తప్పనిసరి అని వెల్లడిందబెయిల్ రాకపోతే 31వ రోజు పీఎం, సీఎం పదవికి రాజీనామా చేయాలి
- జైలు నుంచి ఫైళ్లపై సంతకాలు చేసే రోజులు పోయాయంటూ పరోక్ష విమర్శలు
- కొత్త చట్టాలంటే ప్రతిపక్షాలకు భయం పట్టుకుందని ఎద్దేవా
- కాంగ్రెస్, ఆర్జేడీల అవినీతిపై బీహార్ సభలో తీవ్ర స్థాయిలో ధ్వజం

# చైనాలో చరిత్రలోనే అతిపెద్ద సదస్సు!

## మోదీ సహా హాజరుకానున్న 20 మంది ప్రపంచ నేతలు



2లో

- చైనాలోని టియాంజిన్‌లో జరగనున్న ఎస్సీఓ శిఖరాగ్ర సదస్సు
- చరిత్రలోనే అతిపెద్ద సమావేశంగా చైనా ప్రకటన
- ఈ నెల 31 నుంచి సెప్టెంబర్ 1 వరకు రెండు రోజుల భేటీ
- హాజరుకానున్న ప్రధాని మోదీ, పుతిన్, జిన్‌పింగ్‌తో పాటు 20 మంది నేతలు
- పాల్గొననున్న ఐరాస సెక్రటరీ జనరల్, ఇతర అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు
- సదస్సు ద్వారా తమ ప్రాబల్యాన్ని చాటుకోవాలని చూస్తున్న చైనా

## ఆరు రోజుల వరుస లాభాలకు

# నేడు బ్రేక్

- భారీ నష్టాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ
- అమెరికా ఫెడ్ ఛైర్మన్ ప్రసంగంపై ఇన్వెస్టర్లలో ఆందోళన
- సెన్సెక్స్ 693 పాయింట్లు, నిఫ్టీ 213 పాయింట్లు పతనం
- డాలర్‌తో పోలిస్తే 25 పైసలు బలహీనపడిన రూపాయి
- బ్యాంకింగ్, ఐటీ, ఎఫ్ఎంసీజీ రంగాల్లో అమ్మకాల ఒత్తిడి



2

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి అరెస్టు...

## తీవ్రంగా స్పందించిన బండి సంజయ్



2లో

- కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీఆర్ఎస్ బాటలోనే పయనిస్తోందని విమర్శ
- అరెస్టులతో తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవాలని ప్రభుత్వం చూస్తోందని ఆగ్రహం
- బీజేపీ నాయకులను అక్రమంగా అరెస్టు చేశారని ఈటల రాజేందర్ ఆగ్రహం

## పనుల జాతర లో పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే టీ. ఆర్.ఆర్..



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర కార్యక్రమంలో భాగంగా మహమ్మదాబాద్ మండలంలోని గాదిర్యాల్ గ్రామంలో పరిగి ఎమ్మెల్యే %డ% డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారు స్థానిక నాయకులు,అధికారులతో కలిసి పశువుల షెడ్డును ప్రారంభించారు.అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇల్లును పరిశీలించారు..

## ఢిల్లీలో జరగనున్న ఆల్ ఇండియా స్పీకర్స్ కాన్ఫరెన్స్ లో.. నేడు ఢిల్లీ ప్రయాణం చేయనున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్...



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఢిల్లీలో జరగనున్న ఆల్ ఇండియా స్పీకర్స్ కాన్ఫరెన్స్‌లి లో పాల్గొనేందుకు రేపు 23.08.2025 శనివారం ఉదయం 8:00 గం " లకు ఢిల్లీ బయలుదేరనున్నారు.తిరిగి 26.08.2025 మంగళవారం సాయంత్రం హైదరాబాద్ కు చేరుకుంటారు..

## బురాన్ పల్లి గ్రామాన్ని దత్తత తీసుకొని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ శుక్రవారం వికారాబాద్ మండలంలోని బురాన్ పల్లి లో పల్లెల్లో పనుల జాతర - 2025 లో భాగంగా
వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.
20 లక్షల వ్యయంతో చేపట్టే బురాన్ పల్లి గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన,
పిడబ్ల్యుడి రోడ్డు నుండి బురాన్ పల్లి వరకు 63 లక్షలతో చేపట్టిన నూతన బిటి రోడ్డుకు,
బురాన్ పల్లి నుండి ధన్నారం వరకు 63 లక్షలతో నూతనంగా చేపట్టిన బిటి రోడ్డులకు సభాపతి ప్రారంభోత్సవం గావించారు.

ఈ సందర్భంగా సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ ముందుకు వెళుతుందన్నారు. ఇంకా ప్రజలకు ఇచ్చిన హామీలు అయిన మహాలక్ష్మి పథకం కింద ఇంటి యజమానికి 2500 ఆర్థిక సహాయం, కళ్యాణ లక్ష్మికి ఇవ్వాల్సిన తులం బంగారం త్వరలోనే చెల్లించనున్నట్లు ఆయన అన్నారు. గత ప్రభుత్వం 6 వేల కోట్ల అప్పు చేసిందని, వీటికి 6500 కోట్ల వడ్డీ చెల్లిస్తూనే ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వము ఇంటికి ఒక ఉద్యోగం, పేద కుటుంబాలకు రేషన్ కార్డులు, ఉండడానికి ఇల్లు ఇవ్వలేక పోయిందని, ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇండ్లు, రేషన్ కార్డులతో పాటు చౌకధర దుకాణాల ద్వారా ద్వారా సన్న బియ్యాన్ని సరఫరా చేయడంతో పాటుగా పెన్షన్లను కూడా అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

గత ప్రభుత్వం రద్దు చేసిన అసైన్మెంట్ కమిటీని పునరుద్ధరించి భూములు లేని పేదలకు భూములు ఇచ్చే దిశగా చర్యలు తీసుకోనున్నట్లు స్పీకర్ తెలిపారు. పంట పొలాలకు వెళ్లే దారులకు రోడ్లు వేసేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారికి స్పీకర్ సూచించారు. గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని తహసిల్దార్ కు స్పీకర్ సూచించారు.

మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం మహిళా సంఘాలను ప్రోత్సహించడం జరుగుతుందని అదేవిధంగా డ్వాక్రా సంఘాలకు మిత్తి లేని రుణాలను ఒక్కో సంఘానికి 10 లక్షల రూపాయల చొప్పున అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి సంక్షేమ పథకం మహిళల పేరున ఉండాలని ఉద్దేశంతో ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన అన్నారు.ఇందులో భాగంగా ఉపాధి హామీ కింద ఉద్యానవన మొక్కలు నాటేందుకు ప్రొసీడింగ్ కాపీలను స్పీకర్ చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమాల్లో డి ఆర్ డి ఓ శ్రీనివాస్, తహసీల్దార్ లక్ష్మి నారాయణ, ఎంపిడిఓ వినయ్ కుమార్, పంచాయత్ రాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, ఆర్టిఎ సభ్యులు జాఫర్ తదితరులు పాల్గొన్నారు..

# సహస్ర హంతకుడు టెన్త్ బాలుడు?





సంగీత్‌నగర్‌లో జరిగిన బాలిక హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఈ నెల 18వ తేదీన సహస్ర(11) ఇంట్లో హత్యకు గురైన విషయం తెలిసిందే. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం ముక్తా క్యా సా రం గ్రామానికి చెందిన కృష్ణ, రేణుక దంపతులు ఐదేళ్ల నుంచి కూకట్‌పల్లి సంగీత్‌నగర్‌లో కుమార్తె సహస్ర(11), కుమారుడి (7)తో కలిసి ఉంటున్నారు. కృష్ణ స్థానికంగా ఉన్న మెకానిక్ షె డ్ లో పనిచేస్తుండగా, రేణుక ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తోంది. సహస్ర బోయిన్‌పల్లిలోని కేంద్రీయ విద్యాలయంలో ఆరోతరగతి చదువుతోంది. కుమారుడు స్థానికంగా ఉన్న పాఠశాలలో చదువుకుంటున్నాడు. భార్యభర్తలు ఈ నెల 18వ తేదీన విధులకు వెళ్లగా పాఠశాలకు సెలవు కావడంతో సహస్ర ఇంటి వద్ద ఉంది. తమ్ముడికి లంచ్ బాక్స్ తానే పాఠశాలకు వెళ్లి ఇచ్చి వస్తానని సహస్ర చెప్పడంతో తల్లిదండ్రులు విధులకు వెళ్లిపోయారు. మధ్యాహ్నం 12 గంటలకు లంచ్ బాక్స్ తీసుకుని రాలేదని బాలుడి పాఠశాల నుంచి కృష్ణకు ఫోన్ చేయడంతో ఇంటికి వచ్చి చూసేసరికి సహస్ర రక్తం మడుగులో పడిఉంది. కేసు దర్యాప్తు చేసిన పోలీసులు సిసి టివిలను పరిశీలించగా ఎలాంటి క్లూ లభించలేదు. ఈ క్రమంలోనే పోలీసులు ఇంటి పక్కన ఉ
ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ హత్య జరిగిన రోజు బాలుడు తన ఇంటి పక్కన 15నిమిషాలు దాక్కుని ఉన్నాడని చెప్పాడు. వెంటనే పోలీసులు బాలుడు ఉంటున్న పాఠశాలకు వెళ్లి అదుపులోకి తీసుకుని విచారించాగా ముందుగా ఎదురుతిరిగినట్లు తెలిసింది. తర్వాత పోలీసులు నువ్వు హత్య చేసినట్లు తెలిసిందని, గట్టిగా అడగడంతో హత్య చేసినట్లు ఒప్పుకున్నట్లు తెలిసింది. వెంటనే బాలుడిని పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించగా మొత్తం చెప్పాడు. బాలుడు ఇంట్లో సోదాలు చేసిన పోలీసులు రక్తం మరకలు అంటిన దుస్తులు, లెటర్, కత్తిని స్వాధీనం చేసుకున్నారు. పదోతరగతి చదువుతున్న బాలుడు సహస్ర ఇంటి పక్కనే ఉంటున్నాడు. బాలిక ఇంట్లో చోరీ చేయాలని ముందుగానే ప్లాన్ వేసుకున్న బాలుడు దానికి సంబంధించిన ప్లాన్‌ను పేపర్‌పై రాసుకున్నాడు. చోరీ ఎలా చేయాలి, ఎలా తప్పించుకోవాలి, ఎవరైనా అడ్డు వస్తే ఎలా చంపివేయాలనే విషయాలు రాశాడు. చివరికి దీనికి ఆపరేషన్ డాన్ అనే పేరు పెట్టుకున్నాడు. ఓటిటిలో క్రైం వెబ్ సిరీస్‌ను చూసి చోరీకి ప్లాన్ వేసినట్లు పోలీసులు గుర్తించారు. బాలుడి తల్లిదండ్రులు రెండేళ్ల క్రితం సంగీత్‌నగర్‌కు వచ్చి స్థానికంగా కిరాణా షాపు నిర్వహిస్తున్నారు. బాలిక పుట్టిన రోజుకు కూడా నిందితుడు హాజరైనట్లు గుర్తించారు.

%బాలిక ఇంట్లో చోరీ చేయాలని ప్లాన్ వేశాడు, దాని గురించి ఓ పేపర్‌పై రాసుకున్నాడు. బాలిక ఇంట్లో ఎవరూ లేని సమయంలో నిందితుడు ప్రవేశించాడు. దేవుడి పటాల వద్ద ఉన్న హుండీని పగలగొట్టాడు. ఇంట్లో నుంచి శబ్దం రావడంతో అమ్మాయి వచ్చింది. నిందితుడిని చూసి చోరీ గురించి తన తల్లిదండ్రులకు చెబుతానని బెదిరించింది. దీంతో భయపడిపోయిన బాలుడు సహస్రపై దాడి చేశాడు. దాంతో ఆమె కింద పడిపోయింది, గొంతు పిసికి చంపివేశాడు. తర్వాత కత్తితో మెడ , పొట్టలో విచక్షణారహితంగా పొడవడంతో బాలిక అక్కడికక్కడే మృతిచెందింది. బాలిక చనిపోగానే.. బాలుడు ఆ ఇంటి నుంచి పక్కనే ఉన్న బిల్డింగ్‌లోకి దూకాడు.అక్కడ 15 నిమిషాలు దాక్కున్నాడు, దీనిని చూసిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ మొదట్లో పెద్దగా పట్టించుకోలేదు. పిల్లలు ఆడుకుంటున్నారని భావించాడు, తర్వాత బాలిక హత్య గురించి పోలీసులు దర్యాప్తు చేస్తుండా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌ను కూడా విచారించారు. ఈ సమయంలో బాలుడు దాక్కున్న విషయం పోలీసులకు చెప్పాడు. దీంతో హత్య కేసు కీలక మలుపు తిరిగింది, బాలుడు హత్య చేసినట్లు ముందుగా పోలీసుల కూడా ఊహించలేదు. విచారణలో భాగంగా పోలీసులు బాలుడిని కూడా విచారించారు, ఆ సమయంలో ఇంట్లో నుంచి అరుపులు వినిపించాయని నిందితుడు పోలీసులకు చెప్పాడు.

%'మిషన్ డాన్' పేరుతో నిందితుడు తన చోరీ ప్లాన్‌ను పేపర్‌పై రాసుకున్నాడు. 'ముందుగా ఇంట్లోకి ప్రవేశించాలి. ఇంట్లో ఉన్న గ్యాస్, ్యస్ డోర్ వద్ద పెట్టాలి. ఇంటికి వేసిన లాక్‌ను గ్యాస్‌పై మండించాలి. తర్వాత లాక్‌ను కట్ చేయాలి, లాక్‌ను కట్ చేసిన తర్వాత డబ్బులు తీసుకోవాలి. ఇంటికి లాక్ వేసి తర్వాత గ్యాస్‌ను మునుపటి స్థానంలో పెట్టి లీక్ చేయాలని, ఇంటి నుంచి బయటకు వచ్చి లాక్ వేయాలని పేపర్‌పై రాసుకున్నాడు. గ్యాస్ లీక్ చేస్తే ఇల్లు ధ్వంసం అవుతుందని, దీంతో తనపై అనుమానం రాదని భావించాడు.

# సిపిఐ అగ్రనేత సురవరం కన్నుమూత



హైదరాబాద్ : సిపిఐ సీనియర్ నేత, మాజీ ఎంపి సురవరం సుధాకర్‌రెడ్డి (83) కన్నుమూశారు. హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. మహబూబ్‌నగర్ జి ల్లా కొండ్రాపల్లి గ్రామంలో 1942 మార్చి 25న ఆయన జన్మించారు. సురవరం సుధాకర్‌రెడ్డి తం డ్రి వెంకట్రామిరెడ్డి స్వాతంత్ర్య సమరయోధుడు. ఆయన తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్నారు. సుధాకర్‌రెడ్డి 1974లో విజయలక్ష్మిని వివాహం చేసుకున్నారు. వారికి ఇద్దరు కుమారు లు. కర్నూల్‌లోని ఉస్మానియా కళాశాల నుంచి బిఎ చేశారు.అనంతరం ఒయు నుంచి ఎల్‌ఎల్‌బి పట్టా పొందారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)లో చేరి దీర్ఘకాలం పార్టీకి సేవలం దించారు. సిపిఐలో పలు కీలక పదవులు నిర్వహించారు. 1998, 2004 జరిగినఎన్నికల్లో న ల్గొండ పార్లమెంటు నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. 2012 చేరి దీర్ఘకాలం పార్టీకి సేవలందించారు. సిపిఐలో పలు కీలక పదవులు నిర్వహించారు. 1998, 2004 జరిగినఎన్నికల్లో న ల్గొండ పార్లమెంటు నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. 2012 నుంచి 2019 వరకు ఆయన సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పదవిలో కొనసాగారు. .సామాజిక, ఆర్థిక, రాజకీయ సమస్యలపై తరచూ తన అభిప్రాయాలు వ్యక్తం చేస్తూ, పత్రికా వ్యాసాలు, పుస్తకాలు రాశారు. విప్లవ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం, శ్రామిక వర్గాల హక్కుల కోసం పోరాటం చేయడం ఆయన జీవన ధ్యేయంగా ఉండేది. .ఆ పార్టీ జాతీయ కార్యదర్శిగా సిపిఐని నడిపించారు.సామాజిక, రాజకీయ, ఆర్థిక సమస్యలపై పలు వ్యాసాలు రాశారు. మార్క్సిస్టు ఆలోచనలను, వామపక్ష దృక్కోణాన్ని స్పష్టంగా ప్రజలకు అందించే ప్రయత్నం చేశారు. నిశితమైన విశ్లేషణ, సరళమైన భాష, ప్రజల పట్ల కట్టుబాటు ఆయన ప్రత్యేకత. తెలంగాణలో వామపక్ష ఉద్యమాల బలోపేతానికి ఆయన కృషి చేశారు. సిపిఐ రాష్ట్ర మహాసభలు ముగిసిన రోజునే సురవరం సుధాకర్‌రెడ్డి మృతి చెందడం ఆ పార్టీలో తీవ్ర విషాదాన్ని నింపింది.

సీపీఐ అగ్ర నాయకులు మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సురవరం సుధాకర్ రెడ్డి నల్గొండ జిల్లా నుంచి జాతీయ స్థాయి నేత గా ఎదిగారని, వామ పక్ష ఉద్యమాలు, ఎన్నో ప్రజా పోరాటాల్లో పాలు పంచుకున్నారని గుర్తు చేసుకున్నారు. రెండు సార్లు నల్గొండ పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికైన కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి గొప్ప నాయకుడని కొనియాడారు. దేశ రాజకీయాల్లో తన దైన ముద్ర వేసిన గొప్ప నాయకున్ని కోల్పోయామని ముఖ్యమంత్రి తన బాధను వ్యక్తం చేశారు.

సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి మరణం పట్ల బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ సంతాపం ప్రకటించారు. పీడిత వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసే కమ్యూనిస్టు పార్టీ నేతగా తన జీవితకాలం కృషి చేసిన తెలంగాణ మట్టి బిడ్డ సురవరం, మార్క్సిస్టు ప్రజానేతగా గొప్ప పేరు సంపాదించుకున్నారని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో వారితో తనకున్న అనుబంధాన్ని కెసిఆర్ ఈ సందర్భంగా స్మరించుకున్నారు. శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

తెలంగాణ రాజకీయాలకు తీరని లోటు : మహేష్ కుమార్ గౌడ్

భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ నాయకులు సురవరం సుధాకర్ రెడ్డి మరణం తెలంగాణ రాజకీయాలకు తీరని లోటని పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. విద్యార్థి దశ నుంచి కమ్యూనిస్ట్ భావాలను పునికిపుచ్చుకొని జీవితాంతం నమ్మిన సిద్ధాంతం కోసం పని చేసిన గొప్ప నేత సురవరం అని కొనియాడారు. తెలంగాణ కు చెందిన సురవరం సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పని చేయడం మనకు గర్వకారణమన్నారు. రెండు సార్లు నల్గొండ ఎంపీగా పని చేసిన సురవరం ప్రజల పక్షపతిగా పేదల అభ్యున్నతి కోసం పని చేసారని గుర్తు చేశారు. ఒక మంచి వామపక్ష భావజాలం ఉన్న నాయకుడిని తెలంగాణ కోల్పోయిందన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్న ఆయన మృతిపట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. సీపీఐ అగ్ర నాయకులు మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్ర ద్రిగ్భాంతి వ్యక్తం చేశారు. ఆయన కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ కొద్దిసేపటి క్రితం మరణించారని వారి ఆత్మకు శాంతి చేకూరాలని ,వారికి మంత్రి పొన్నం ప్రభాకర్ తన సంతాపాన్ని తెలియజేశారు.సిపిఐ సీనియర్ నేత సురవరం సుధాకర్‌రెడ్డి మృతిపై మన తెలంగాణ ఎడిటర్ దేవులపల్లి అమర్ తన సంతాపాన్ని తెలిపారు. ఆయన కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# జనవరి 15లోగా యాదాద్రి జాతికి అంకితం



హైదరాబాద్: రానున్న జనవ రి 15 నాటికి 4వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సా మర్థ్యం కలిగిన యాదాద్రి పవర్ ప్లాంట్ ను జా తికి అంకితం చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భ ట్టి విక్రమార్క ప్రకటించారు. 2022 అక్టోబర్‌లో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ పర్యావరణ అనుమతుల పై స్టే ఇవ్వగా దాదాపు రెండు సంవత్సరాల పా టు నాటి పాలకులు యాదాద్రి పవర్ ప్లాంట్ ప నుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదని డి ప్యూటీ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవా రం హైదరాబాద్ ప్రజాభవన్‌లో యాదాద్రి థర్మ ల్ పవర్ స్టేషన్ భూ నిర్వాసితుల ఉద్యోగ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డితో కలిసి భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ వేలకోట్ల పెట్టుబడి తో ప్రారంభించిన పరిశ్రమ ఒక్కరోజు ఆలస్యమైనా ఆర్థిక భారం తీ వ్రంగా రాష్ట్ర ప్రజలపై పడిందన్నారు. అందరి ఆ శీస్సులతో 2023 డిసెంబర్ 7న ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగా వెనువెంటనే 2024 ఫిబ్రవరిలో మరోసారి ప్రజాభిప్రాయ సేకరణ జరిపించి పర్యావరణ అనుమతులను వెంటనే తీసుకువచ్చామని డిప్యూటీ సీఎం వివరించారు. ఆనాటి నుంచి రోజువారిగా యాదాద్రి పవర్ ప్రాజెక్టు పనులను పర్యవేక్షణ చేస్తూ, ప్రతి వారం ప్రాజెక్టులో పూర్తి చేయాల్సిన పనులకు క్యాలెండర్ నిర్దేశించి ఆ మేరకు పని చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు.ఆ క్రమంలోనే ఇప్పటికే రెండు యూనిట్లను జాతికి అంకితం చేశామని తెలిపారు. ప్రతివారం నిర్దేశించుకున్న పని పూర్తి కాకపోతే ఎందుకు కాలేదని సంబంధిత అధికారులను, ఇంజనీర్లను ప్రశ్నించి పనిని ముందుకు తీసుకుపోయామని తెలిపారు. వీటితోపాటు పవర్ ప్రాజెక్టుకు బొగ్గు సరఫరా చేసేందుకు రైల్వే లైన్, కార్మికులు అధికారులు ఉండేందుకు టౌన్‌షిప్ ఏర్పాటు ఇవన్నీ నిర్దేశిత సమయాన్ని నిర్ణయించుకుని ముందుకు పోతున్నామని తెలిపారు. బీహెచ్ఈఎల్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులను సమన్వయం చేసుకుని ముందుకు పోతున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. యాదాద్రి పవర్ ప్లాంట్ పరిసరాల్లోని గ్రామాల్లో ప్రపంచ స్థాయి విద్యను, కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా సిఎస్ఆర్ నిధుల నుంచి అందజేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భరోసా ఇచ్చారు. పవర్ ప్లాంట్ పరిసరాల్లోని ప్రతి మండలానికి ఒక అంబులెన్స్ ను ఏర్పాటు చేస్తామని, స్థానిక ప్రజలు ఇబ్బంది పడకుండా , రహదారులు దెబ్బతినకుండా ప్రత్యేకంగా సిసి రోడ్లు, ఫ్లై ఓవర్లు నిర్మిస్తామని తెలిపారు. రహదారుల నిర్మాణ క్రమంలో భూ సేకరణకు అవసరమైన నిధులను మంజూరు చేశామని డిప్యూటీ సీఎం తెలిపారు. కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని కొద్ది మంది నాయకులు రాష్ట్ర ప్రజలకు భ్రమలు కల్పించారని తెలిపారు.కాంగ్రెస్ అంటేనే కరెంటు, కరెంటు అంటేనే కాంగ్రెస్ అని డిప్యూటీ సీఎం తెలిపారు. గత ప్రభుత్వ పెద్దలు సబ్ క్రిటికల్ టెక్నాలజీ తో చేపట్టిన భద్రాద్రి పవర్ యూనిట్ రాష్ట్రానికి గుదిబండగా మారిందన్నారు. దేశంలోనే అత్యున్నత, అత్యధిక గ్రీన్ పవర్ ఉత్పత్తికి తెలంగాణను కేంద్రంగా చేస్తామని డిప్యూటీ సీఎం ప్రకటించారు. రాష్ట్రంలోని 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు, 51 లక్షలకు పైగా కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను 17 వేల కోట్లు ఖర్చు చేసి ప్రభుత్వం ఉచితంగా అర్హులకు అందిస్తుందన్నారు. పేదల పక్షాన ప్రభుత్వమే విద్యుత్ సంస్థలకు వేల కోట్లు చెల్లిస్తుందని వివరించారు. ఓవైపు ఉచిత విద్యుత్ పథకాలు, మరోవైపు పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ ఎన్ని సవాళ్లు ఉన్నప్పటికీ రెప్పపాటు కూడా విద్యుత్ అంతరాయం లేకుండా రాష్ట్రవ్యాప్తంగా నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తున్నామని తెలిపారు. భూ నిర్వాసితులకు ఇచ్చే ఉద్యోగాలను కంప్యూటర్లో పెడితే వారు డౌన్‌లోడ్ చేసుకుని వెళ్ళిపోతారని, సమావేశం నిర్వహించడం డబ్బులు ఖర్చు చేయడం ఎందుకని 10 సంవత్సరాలుగా ఉద్యోగాలు ఇవ్వలేని వారు తప్పుడు ప్రచారం చేస్తున్నారని డిప్యూటీ సీఎం విమర్శించారు. భూ నిర్వాసితులకు ఉద్యోగాలు ఇచ్చే కార్యక్రమం మానవ విలువలతో కూడింది, డౌన్లోడ్ చేసుకుని వెళ్ళిపోయేది కాదు, అంతా కలిసి ఒక కుటుంబ సంబంధంతో పండుగల నిర్వహించుకునే కార్యక్రమం అని డిప్యూటీ సీఎం వివరించారు.

భూములు కోల్పోయి ఉద్యోగాలు రాక సుదీర్ఘకాలంగా దిక్కుతోచని స్థితిలో ఉన్న వారికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం నిర్వాసితులు అందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని గొప్ప సంకల్పంతో తీసుకున్న నిర్ణయం ఫలితంగా 500 మందికి యాదాద్రి పవర్ ప్లాంట్ లో ఉద్యోగాలు ఇవ్వగలిగామని డిప్యూటీ సీఎం తెలిపారు.నిర్వాసితులకు ఉద్యోగాల కోసం ప్రస్తుత మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్, నాయకులు గత ప్రభుత్వ హయాంలో తీవ్రంగా పోరాటం చేశారని, వారి సంకల్పం నేడు సాకాకరమైందని డిప్యూటీ సీఎం అన్నారు. ఉద్యోగాలు పొందిన వారిలో ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పొందిన వారు ఉన్నారని తెలిపారు. నాటి యుపిఎ ప్రభుత్వ నిర్ణయంతో దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రంలో లక్షలాది మంది గిరిజనులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలను అందించారని తెలిపారు. ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఉన్న వారికి కూడా భూములు కోల్పోతే ఉద్యోగాలు ఇవ్వాలని నేటి ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఆనాడు మానవీయ కోణంలో ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పంపిణీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, నేడు ఆర్ఓఎఫ్ఆర్ నిర్వాసితులకు సైతం ఉద్యోగాలు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు.నాడు అబద్ధపు ప్రచారం చేశారు : మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డికాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంట్ ఉండదని నాడు అబద్ధపు ప్రచారం చేశారని రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. గతంలో స్వయంగా తాను సబ్ స్టేషన్ వెళ్లి లాగ్ బుక్ లు చెక్ చేస్తే 12 గంటలు మాత్రమే ఇస్తున్నామని అన్నారని, కానీ 24 గంటలు అని గత ప్రభుత్వం ప్రచారం చేసుకుందన్నారు.

## అంగన్వాడీ కేంద్రానికి భూమి పూజ చేసిన మంత్రి సీతక్క



:పనుల జాతర-2025, కార్యక్రమంలో భాగంగాకొత్తగూడ మండల కేంద్రంలో 12, లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడి కేంద్రానికి రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క భూమి పూజ చేశారు ఈ కార్యక్రమం లోఅదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, రెవెన్యూ డివిజనల్ అధికారినీ కృష్ణవేణి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జెడ్పి సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, సిడిపిఓ నిలోఫర్ అజ్మీ, తదితరుల పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి భరోసా



ఈ రోజు వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీ లోని రెండో వార్డుకు చెందిన సుగురు పెంటయ్య మరణించారు, ఇట్టి విషయాన్ని స్థానిక నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీమతి కరుణశ్రీ సాయి , దిలీప్ రెడ్డి, పెద్దలు మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే గౌరవ శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి గారి దృష్టికి తీసుకోపోవడం ద్వారా వెంటనే స్పందించిన రావుల చంద్రశేఖర్ రెడ్డి గారు ఆ కుటుంబానికి (5000) ఆర్థిక సాయం స్థానిక నాయకుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు దిలీప్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కరుణసాయి , వసంతరావు ,భీష్మ, మొగులయ్య సంతోష్ రాములు, తదితరులు పాల్గొన్నారు..

## పెబ్బేర్ సమస్యలపై బిజెపి ర్యాలీ




మండల కేంద్రంలో పెబ్బేర్ పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. రోడ్ల విస్తరణ ఇంటి స్థలాలు డ్రైనేజీల నిర్మాణం పారిశుద్ధ్య కార్యక్రమాలు డబల్ బెడ్ రూమ్ ఇల్లు మోడల్ స్కూల్ పాలిటెక్నిక్ కళాశాలకు వెళ్లే సర్వీస్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని పెబ్బేరు మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేర్ మోడల్ స్కూల్ పరిస్థితి దారుణం

### పెబ్బేర్ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం



తెలంగాణ మోడల్ స్కూల్ పెబ్బేరు మెయిన్ గేట్ నుండి స్కూలుకు వెళ్లే రహదారి లో వర్షం నీరు నిలువ ఉండడం వల్ల స్కూలుకు వెళ్లడానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారు .ఈ విషయాన్ని పెబ్బేరు మున్సిపల్ కమిషనర్ ఖాజా కి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ తూర్పింటి నరేష్ కుమార్ వైస్ ప్రిన్సిపాల్ చిన్న గోపాల్, పకీరయ్య మోసిన్, సిడి బుచ్చయ్య నర్సింహులు, పిడి కమలాకర్, మంజునాథ్ తదితరులు వినతి పత్రాన్ని అందించారు,

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నేడు మండలంలోని గ్రామ సమస్యలపై నిరసన





### కార్యక్రమం తో పాటు ఎమ్మార్వో గారికి వినతి పత్రం

శ్రీరంగాపూర్ మండలంలోని భారతీయ జనతా ఎర్టీ ఆధ్వర్యంలో నేడు మండలంలోని అన్ని గ్రామాల సమస్యలపై మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం తో పాటు ఎమ్మార్వో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమం గ్రామ దేవత పోచమ్మ తల్లి గుడి దగ్గర కొబ్బరికాయ కొట్టి మండల అధ్యక్షుడు నలవోతుల విష్ణువర్ధన్ నాయుడు ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది . ఇట్టి కార్యక్రమానికి గాను ముఖ్యఅతిథిగా మండల జడ్పిటిసిల కన్వీనర్ జిల్లా ఉపాధ్యక్షులు బాసెట్టి శ్రీనివాసులు గారు మరియు మండల ఇంచార్జ్ జిల్లా ఉపాధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ గారు రావడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ప్రతి గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఎమ్మార్వో గారికి పూర్తిగా వివరించడం జరిగింది . ఇట్టి విషయాన్ని వారు స్పందిస్తూ తన పరిధిలో ఉన్న వాటన్నింటిని కూడా తక్షణమే పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది . అలాగే జిల్లా కార్యాలయానికి మా యొక్క వినతి పత్రాన్ని కూడా పంపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది . అలాగే స్థానిక ఎంపీడీవో గారిని కలవడం జరిగింది ఇందులో ఉపాధి హామీ కూలీ డబ్బులు ఇంకా పడలేదని అడగక వారు తక్షణమే స్పందించి బిల్లు త్వరగా పడేలా చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది అలాగే ఇప్పటివరకు గాను ఇందిరమ్మ ఇళ్ల పేరుతో అబద్ధం చెప్పినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా లబ్ధిదారుల ఖాతాలో వెయ్యలేదని ఇప్పటివరకు లబ్ధిదారుల ఖాతాలో పడిన అమౌంట్ మొత్తం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కిందనే లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరిగింది . అలాగే కేంద్రం నుంచి వచ్చిన యూరియాను కూడా పక్కదారి పట్టిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కాబట్టి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నేడు తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ పిలుపుమేరకు ఎమ్మార్వో గారి ఆఫీసును ముట్టడి చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మేకల రాములు యాదవ్ గారు జిల్లా కౌన్సిల్ మెంబర్ జగదీశ్వర అయ్యగారు కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి గారు మండల ప్రధాన కార్యదర్శులు చిట్టి రాజుల శివ గారు ఎల్ల స్వామి యాదవ్ గారు భూత అధ్యక్షుడు రాజేష్ రాజశేఖర్ కుమారి రాముడు చరణ్ నాయుడు మండల ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ శక్తి కేంద్ర ఇన్చార్జి భాస్కర నాయుడు మండల కార్యదర్శి కావలి రాము తదితరులు పాల్గొనడం జరిగింది

## రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా పనుల జాతర - 25, కార్యక్రమం

### అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు మంజూరు,

### దేశంలో ఎక్కడా లేనివిధంగా సన్నబియ్యం పథకం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ప్రభుత్వం,

### పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం

### రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క



:కార్యక్రమంలో భాగంగా పనుల ప్రారంభోత్సవాలు, కొత్తగా చేపట్టే పనుల భూమి పూజా కార్యక్రమాలు, శుక్రవారం కొత్తగూడ, గంగారం మండల కేంద్రలలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన, చేసి హరితహారం కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మొక్క నాటారు, అనంతరం గంగారం రైతు వేదికలో రేషన్ కార్డుల పంపిణీ చేశారు,

కొత్తగూడ మండల కేంద్రంలో 12, లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడి కేంద్రానికి భూమి పూజ చేశారు,

తిరుమలగండి - పూట్టల భూపతి గ్రామాల మధ్య 1,కొట్టి 60 లక్షలతో నిధులతో రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు

గంగారం హాస్టల్ గుంపు, ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో మొక్క నాటి నీరు పోసారు1, కోటి 50 లక్షల నిధులతో నిర్మించనున్న గంగారం మండలం ప్రజా పరిషత్ కార్యాలయ నూతన భవన్ నిర్మాణం కోసం భూమి పూజ చేసారు

గంగారం కేంద్రంలోనీ రైతు వేదికలో మండలానికి చెందిన (825) లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేసారు,ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పనుల జాతర - 25, కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్వహిస్తుందని, గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ, రైతు భరోసా, బీమా, పెట్టుబడి సహాయం, రుణమాఫీ వడ్డీలేని రుణాలు, 200 వందల యూనిట్ల ఉచిత విద్యుత్, మహ లక్ష్మీ పథకం అమలు, గృహ జ్యోతి పథకం కింద 500 లకే సబ్సిడీ గ్యాస్ పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు,

గతంలో రేషన్ కార్డులు పంపిణీ లేక ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారని, ప్రస్తుతం ఇందిరమ్మ ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు,

మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి వారి ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు బస్ లు, పెట్రోల్ పంపులు నిర్వహణ, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ, చేస్తుందన్నారు,

గంగారం మండలంలో మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం సోలార్ ఉత్పత్తి, కోళ్ళ ఫామ్ హార్టికల్చర్ వ్యవసాయ, సహకార, గ్రామీణ ప్రాంతాల్లో దొరికే ఉత్పత్తుల వినియోగం పై తదితర రంగాల్లో ఉపాధి అవకాశలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, మంత్రి అన్నారు,

రాష్ట్ర వ్యాప్తంగా యూరియా పంపిణీ కోసం కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి కొరత నివారణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు,

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, రెవెన్యూ డివిజనల్ అధికారినీ కృష్ణవేణి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జెడ్పి సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, డిఎసఓ ప్రేమ్ కుమార్, ఏడిఏ శ్రీనివాస్, సిడిపిఓ నిలోఫర్ అజ్మీ, తహసిల్దార్ బాల కృష్ణ, ఏంపిడిఓ మున్నార్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్, పంచాయతీ రాజ్, వీరభద్రం, విద్యాసాగర్, హౌసింగ్ పీడి రాజయ్య, తదితరులు.లి పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

### విద్యార్థుల ఆరోగ్యపరిస్థితులపై అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ మండలం రెడ్యాల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాల తరగతి గదులను, చుట్టూ పరిసరాలను, టాయిలెట్స్ పరిశీలించి వర్షాకాలం నేపథ్యంలో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితుల పై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. విద్యార్థుల యొక్క గదులను, వంటగదిని, డైనింగ్ హాలును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.పాఠరగతి గదిలో విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థులతో మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని, వాటిని సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు.

విద్యార్థులు విద్యను అభ్యసించడంలో మెలుకువలు నేర్చుకోవాలని అన్నారు. టీచర్స్‌హావిద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యను బోధించాలని తెలిపారు.ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## మార్వాడీ గో బ్యాక్' బంద్ ప్రశాంతం

బ్యాక్ ఉద్యమం ఊపిరిపోసుకుంటోంది. మార్వాడీ వ్యాపారులతో స్థానికుల ఉపాధి అవకాశాలు దెబ్బతింటున్నాయన్న కారణంతో పలుచోట్ల వ్యాపారులు బంద్‌కు పిలుపునిచ్చారు. సికింద్రాబాద్ మోండా మార్కెట్‌లో ఓ దళితుడిపై మార్వాడీల దాడిని ఖండిస్తూ శుక్రవారం తెలంగాణ బంద్‌కు ఓయూ జెఏసి చైర్మన్ కొత్తపల్లి తిరుపతి పిలుపు నిచ్చారు. ఓయూ జెఏసి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో బంద్ కొనసాగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పలుచోట్ల పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. బంద్ నేపథ్యంలో భారీగా మోహరించిన పోలీసులు కొందరు స్థానిక వ్యాపారులను అదుపులోకి తీసుకున్నారు. ఓయూ జెఏసి చైర్మన్ కొత్తపల్లి తిరుపతిని పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. "గో బ్యాక్ మార్వాడి గో బ్యాక్ గుజరాతి రాజస్థాన్" ఉద్యమానికి శ్రీకారం చుట్టిన కొత్తపల్లి తిరుపతిని ఓయూ హాస్టల్ నుంచి టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.అనంతరం నల్లకుంట పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఇదిలావుంటే, సికింద్రాబాద్ మోండా మార్కెట్‌లో తనపై జరిగిన దాడికి మార్వాడీలకు ఎలాంటి సంబంధం లేదని దాడిలో గాయపడిన బాధితుడు సాయి వివరణ ఇచ్చారు. కేవలం తనకు, ఎస్‌కె జువెల్లర్స్‌కు మధ్య మాత్రమే వివాదం జరిగిందని తెలిపాడు. మరో వైపు ఆల్ మర్చంట్ అసోసియేషన్ ప్రత్యేకంగా సమావేశమైంది. 'మార్వాడి కో హఠావో తెలంగాణ బచావో' అనే నినాదంతో కార్యాచరణ రూపొం దించుకుంటున్నారు. శుక్రవారం రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చారు. మార్వాడీల మేజిక్‌తో తమ వ్యాపారాలు దెబ్బయిపోతున్నాయని స్థానిక వ్యాపారులు వాపోతున్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో మార్వాడీ వ్యాపారస్తులకు నిరసనగా దుకాణ సముదాయాలు బంద్ చేసి వ్యాపారస్తులు నిరసన తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో మోత్కూర్, ఆత్మకూర్(ఎం) మండల కేంద్రాల్లో స్వచ్ఛంద బంద్‌లో వర్తక, వ్యాపారులు పాల్గొన్నారు. బంద్‌కు మద్దతుగా స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేసి నిరసన తెలిపారు. మార్వాడీ గో బ్యాక్ అంటూ చౌటుప్ప ల్‌లో వాణిజ్య సముదాయాలు బంద్ చేసి వ్యాపారస్తులు మద్దతు తెలిపారు.కరీంనగర్ జిల్లాలో మార్వాడీ గో బ్యాక్ బంద్ పిలుపు నేపథ్యంలో జమ్మికుంటలో పోలీసు బలగాలు భారీగా మోహరించాయి. జమ్మికుంట పట్టణంలో వ్యాపారులు బంద్ పాటించారు. బంద్ సందర్భంగా పలు వురు స్థానిక వ్యాపారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా పట్టణంలో పలు చోట్ల పోలీసు బందో బస్తు ఏర్పాటు చేశారు.

# రైతాంగానికి యూరియా అందించడంలో విఫలమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.

**సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న.**

రైతాంగానికి సరిపడా యూరియా ఇవ్వాలని బ్లాక్ మార్కెటు అరికట్టాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ ధర్నా కార్యక్రమానికి కామ్రేడ్ గౌని ఐలయ్య, కామ్రేడ్ మండల వెంకన్నలు ప్రసంగిస్తూ...రాష్ట్రంలో యూరియా కొరతతోనే రైతాంగం అనేక ఇబ్బందులు పడుతుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మీనమేషాలు లెక్కబెడుతున్నాయని అన్నారు.అన్నారు రాష్ట్రానికి 9 లక్షల మెట్ల మెట్రిక్ టన్నుల యూరియా అవసరము ఉండగా కేవలం 3 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా జరిగిందని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగం తోని దోబూచలాడుతున్నారని అన్నారు యూరియా కొరత వల్ల వరి, పత్తి మొక్కజొన్న, అపరాల పంటలు దెబ్బతింటున్నాయని అన్నారు. రాష్ట్రంలో మంత్రులు యూరియా కొరతలేదని ఇబ్బడి ముబ్బడిగా ఉన్నదని అంటున్నా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేశామని చెబుతున్నారు. ఇవన్నీ కూడా రైతాంగాన్ని మోసపుచ్చటం తప్ప మరొకటి కాదని అన్నారు. యూరియాను ప్రభుత్వ మద్దతుతోనే బ్లాక్ మార్కెట్ చేశారని ఎకరానికి ఒక కట్ట ఐదు ఎకరాలకు రెండు కట్టలు అని చెప్పి




మంత్రులు ప్రకటిస్తున్నారని ఎకరా ఎకరానికి మూడు కట్టలు అవసరం అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు వ్యవసాయ రంగం పట్ల వివక్షత విడనాటి మందు కట్టలు ఇవ్వాలని అన్నారు. రైతాంగం కోరుతున్నది యూరియా కట్టలని అవసరం లేనటువంటి నానో యూరియా అధిక రేటుకు అంట పెట్టడం సరికాదని అన్నారు ఈ కార్యక్రమం లోఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు బండారి ఐలయ్య, జిల్లా నాయకులు జడ సత్యనారాయణ, మోకాల మురళీకృష్ణ, హాలావత్ లింగ్యా, శ్రీధర్, సక్రు, యాకన్నా, , బట్టు చైతన్య, బోనగిరి మధు, చారీ హారీష్ గజ్జి లింగన్న, ఎస్ కే బాబు తోకల వెంకన్న చింత వెంకన్న, డివిజన్ నాయకులు పాపయ్య, పర్వత కోటేష్ తాజ్ పాషా, కోటం అంజయ్య, ఏపూరి వీరభద్రం, గౌని భద్రయ,గణేష్ పొన్నం రమ తదితరులు పాల్గొన్నారు.

## టీయూ డబ్ల్యూ జే (ఐజేయు) సభ్యత్వానికి మూకుమ్మడి రాజీనామాలు

టీయు డబ్ల్యూ జే (ఐ జేయు),ఇతర జర్నలిస్టు సంఘాల సభ్యత్వాలకు వివిధ పత్రికల్లో పని చేస్తున్న పాత్రికేయులు మూకుమ్మడి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు... శుక్రవారం మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ సర్వసభ సమావేశం డివిజన్ అధ్యక్షుడు మోత్కూరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది .టీయూడబ్ల్యూజే సంఘం,సంఘ ప్రతినిధుల ఏకపక్ష నిర్ణయాలకు విసిగి వేసారి ఆ సంఘానికి దూరంగా ఉండాలని డివిజన్ క్లబ్ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు...
మంథని సాక్షి ఆర్సీ ఇంచార్జ్.. మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మోత్కూరి శ్రీనివాస్...డివిజన్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ,, ముత్తారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొడారీ మల్లేష్ యాదవ్.. దిశ ఆర్సి ఇంచార్జ్ , క్లబ్ సహాయ కార్యదర్శి మాదర బోయిన కిషన్, జనం సాక్షి ఆర్సి ఇంచార్జ్.. డివిజన్ క్లబ్ సహాయ కార్యదర్శి మాటె టి కుమార్.. టీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సభ్యులు ఏలువాక కుమార్.. అనుము వీరస్వామి. తో పాటు ముత్తారం మండల ప్రెస్ క్లబ్ కు చెందిన పదిమంది సభ్యత్వాలకు రాజీనామాలు చేశారు. మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ సభ్యులు.. మహోవాది సతీష్.. చిలువేరు మహేందర్ తాటి వాసు గౌడ్.. తూర్పాటి రాము, చిలువేరు సందీప్ తో పాటు ఇతర జర్నలిస్టు సంఘాల సభ్యులు టి యు డబ్ల్యూ సంఘం సభ్యులు తమ సభ్యత్వాలకు రాజీనామా చేశారు.



డబ్ల్యూఐజే సంఘంలో భారీ చేరికలు
మంథని డివిజన్ ప్రెస్ క్లబ్.. ముత్తారం ప్రెస్ క్లబ్ కు చెందిన టీయూడబ్ల్యూజే, డీజే ఎఫ్.. సంఘానికి రాజీనామా చేసి పలువురు పాత్రికేయులు డబ్ల్యూజే ఐ సంఘంలో పెద్ద ఎత్తున చేరి సభ్యత్వాలు స్వీకరించారు... డబ్ల్యూ జే ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరి కరుణాకర్.. రాష్ట్ర కార్యదర్శి శివనాది ప్రమోద్ కుమార్.. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి సత్యనారాయణ గార్ల ఆధ్వర్యంలో సభ్యత్వం తీసుకున్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారానికై విద్యార్థి పోరుబాట యాత్రను జయప్రదం చేయండి.

టీయు డబ్ల్యూ జే (ఐ జేయు),ఇతర జర్నలిస్టు సంఘాల సభ్యత్వాలకు వివిధ పత్రికల్లో పని చేస్తున్న పాత్రికేయులు మూకుమ్మడి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు... శుక్రవారం మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ సర్వసభ సమావేశం డివిజన్ అధ్యక్షుడు మోత్కూరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది .టీయూడబ్ల్యూజే సంఘం,సంఘ ప్రతినిధుల ఏకపక్ష నిర్ణయాలకు విసిగి వేసారి ఆ సంఘానికి దూరంగా ఉండాలని డివిజన్ క్లబ్ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు...
మంథని సాక్షి ఆర్సీ ఇంచార్జ్.. మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మోత్కూరి శ్రీనివాస్...డివిజన్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ,, ముత్తారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొడారీ మల్లేష్ యాదవ్.. దిశ ఆర్సి ఇంచార్జ్ , క్లబ్ సహాయ కార్యదర్శి మాదర బోయిన కిషన్, జనం సాక్షి ఆర్సి ఇంచార్జ్.. డివిజన్ క్లబ్ సహాయ కార్యదర్శి మాటె టి కుమార్.. టీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సభ్యులు ఏలువాక కుమార్.. అనుము వీరస్వామి. తో పాటు ముత్తారం మండల ప్రెస్ క్లబ్ కు చెందిన పదిమంది సభ్యత్వాలకు రాజీనామాలు చేశారు. మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ సభ్యులు.. మహోవాది సతీష్.. చిలువేరు మహేందర్ తాటి వాసు గౌడ్.. తూర్పాటి రాము, చిలువేరు సందీప్ తో పాటు ఇతర జర్నలిస్టు సంఘాల సభ్యులు టి యు డబ్ల్యూ సంఘం సభ్యులు తమ సభ్యత్వాలకు రాజీనామా చేశారు.




**డబ్ల్యూఐజే సంఘంలో భారీ చేరికలు**
మంథని డివిజన్ ప్రెస్ క్లబ్.. ముత్తారం ప్రెస్ క్లబ్ కు చెందిన టీయూడబ్ల్యూజే, డీజే ఎఫ్.. సంఘానికి రాజీనామా చేసి పలువురు పాత్రికేయులు డబ్ల్యూజే ఐ సంఘంలో పెద్ద ఎత్తున చేరి సభ్యత్వాలు స్వీకరించారు... డబ్ల్యూ జే ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరి కరుణాకర్.. రాష్ట్ర కార్యదర్శి శివనాది ప్రమోద్ కుమార్.. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి సత్యనారాయణ గార్ల ఆధ్వర్యంలో సభ్యత్వం తీసుకున్నారు.

## వ్యవసాయానికి సరిపడ యూరియా అందచేయాలి

**సి పి ఐ ( ఎం. ఎల్)న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఇల్లందు ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా**

.రైతులకు సరిపడా యూరియా అందించాలని డిమాండ్ చేస్తూ భద్రాద్రి కొత్తగూడెం ఇల్లందు మండల తహసీల్దార్ కార్యాలయం ముందు సి పి ఐ (ఎం. ఎల్)న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.సి పి ఐ (ఎం.ఎల్)న్యూడెమోక్రసీ ఇల్లందు మండల కార్యదర్శి పొడుగు నరసింహారావు గారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరావు, యాదలపల్లి సత్యం మాట్లాడుతూ వానకాలనికి తెలంగాణ రాష్టనికి 10లక్షల 48 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం పడుతుంది అని అంచనా వేసి కేంద్ర ప్రభుత్వం వద్ద అడిగింది అని, కానీ కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు 9 లక్షల 50 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుంది అని, కేంద్ర ప్రభుత్వం ఈ రైతు వ్యతిరేక వైఖరి మూలంగా యూరియా కొరత తో రైతులు నరకయాతన పడుతున్నారని, వ్యవసాయం తీవ్రంగా దెబ్బతింటుందని, యూరియా పంపిణి కేంద్ర%శీ% వద్ద రైతులు వేలాది గా లైన్ లో క్యూ లైన్ లో వారల తరబడి ఇబ్బంది పడుతున్నారని, ఆకలి దప్పులు మరిచి అరణ్య రోధనకు గురవుతున్నారని, వారం రోజులు లైన్ లో నిలబడిన 3 యూరియా కట్టలు కూడా ఇచ్చే పరిస్థితి లేదని,




యూరియా ఎప్పుడు ఇస్తారో తెలియక, రోజుల తరబడి లైన్ లో నిలబడి గుండెపోటు తో చనిపోతున్నారని, వెంటనే కేంద్ర ప్రభుత్వం తెలంగాణ వ్యవసాయానికి సరిపడ యూరియా అందించాలని, రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి చేయాల్సింది పోయి, కేవలం కేంద్ర ప్రభుత్వం కి లేఖలు రాసి చేతులు దులుపుకుందని, ఓట్లు సీట్లు తప్ప రైతాంగా సమస్య పై స్పందించడం లేదని, 4 నెలల నుండి రైతులు ధర్నా లు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కూడా సరిగా పట్టించుకోవడం లేదని, యూరియా స్థానంలో నానో యూరియా ని వాడమనిరైతుల పై ఒత్తిడి చేస్తున్నారని, నానో యూరియా పట్ల రైతులకు ఎలాంటి అవగాహనా కల్పించకుండా ఇలాగ వ్యవహరించడం సరికాదని, ఇదే అదునుగా భావించిన కొంతమంది వ్యాపారస్థులు బ్లాక్ మార్కెట్ లో ఒక్క యూరియా కట్ట ని 500 రూపాయల కి అమ్ముకుంటున్నారని, వెంటనే యూరియా కొరతని నివారించి, సరిపడా యూరియా ని అందించాలని, లేకుంటే బీజేపీ పార్లమెంట్ సభ్యులను, ఎమ్మెల్యే లని అడ్డుకుంటాం అని, రైతు లతో కలిసి ఉద్యమం చేస్తామని తెలిపారు.అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రం ను ఇల్లందు సూపరిండెంట్ కు అందించారు.
ఈ కార్యక్రమం లో న్యూడెమోక్రసీ మండల సహాయ కార్యదర్శి మోతిలాల్, మూడు మాలు జోగా క్రిష్ణ, మాజీ సర్పంచ్ లు, తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాక వరసిద్ది వినాయకున్ని దర్శనం చేసుకున్న నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్



:వరసిద్ధి వినాయకుడిని నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు మంగళ పెల్లి హుస్సేన్ టీం సభ్యులు దర్శనం చేసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చిత్తూరు జిల్లా రాయలసీమలో అత్యంత ప్రాచీన దేవాలయాల్లో వినాయకుడి దేవాలయం ఒకటని అన్నారు 27వ తారీకు గణపతి నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా దర్శనం చేసుకోవడం జరిగిందని అన్నారు,ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ మహబూబాబాద్ జిల్లా గాదే కృష్ణ పాల్గొన్నారు,

## నకిలీ మద్యం తయారీ ముఠా అరెస్ట్..

నకిలీ మద్య తయారు చేస్తున్న ముఠా లోని 5గురు వ్యక్తులను అరెస్ట్ చేశామని మరో ఇద్దరు వ్యక్తులు పరారీ లో ఉన్నారని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ తెలిపారు వీరినుంచి రూ 4లక్షలు విలువచేసే 2,688 క్వార్టర్ సీసాలు రెండు కార్లు, 4500కాళీ సీసాలు 1755టేబుల్స్ 2000మూతలు, 60లీటర్స్ స్పిరిట్ పట్టుబడింది, ఈ ముఠా ను పట్టుకోవడం లో ప్రతిభ కనబరిచిన పోలీస్ లను ఎస్పీ అభినందించారు

### భద్రాద్రి జిల్లాలో భారీగా గంజాయి పట్టివేత.






.టేకులపల్లి మండలంలో ఒక లారీలో తరలిస్తున్న సుమారు 2 కోట్ల 12 లక్షల విలువైన సుమారు 424 కేజీల గంజాయిని పట్టుకున్నట్టు ఇల్లందు డిఎస్పి చంద్రభాను తెలిపారు.
టేకులపల్లి పోలీస్ స్టేషన్లో గంజాయి తరలిస్తున్న ఇద్దరు నిందితులను మీడియా సమావేశంలో చూపిస్తూ సీఐ బత్తుల సత్యనారాయణ ,ఎస్ఐలు, సిబ్బందితో కలిసి డి.ఎస్.పి సమావేశం నిర్వహించారు.
రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన ప్రభులాల్ గుర్జర్, నారాయణ గుర్జర్. కలిమెల కు చెందిన రాంబాబు వద్ద నుంచి రెండు కోట్ల 12 లక్షల విలువైన గంజాయిని ఒరిస్సా రాష్ట్రం మోటో లోని అటవీ ప్రాంతం నుంచి శివరాజ్ గురజాల తో కలిసి లారీలో భద్రాచలం, పాల్వంచ ,టేకులపల్లి మీదుగా రాజస్థాన్ కి తరలిస్తున్నారు...
టేకులపల్లి లో వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులు అనుమానంతో లారీని క్షుణ్ణంగా తనిఖీ చేయగా సీటు కింద భాగంలో అమర్చిన గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు డిఎస్పీ తెలిపారు. సమావేశంలో సిసిఎస్ సీఐ రమాకాంత్, ఎస్ఐ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### ఆశా వర్కర్ల కు పారితోషికం వద్దు, ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలని కోరుతూ 25 న కలెక్టరేట్ ధర్నా 1న చలో కమిషనరేట్ కోసం రొంపెడు పీ హెచ్ సీ డాక్టర్ కి సమ్మె నోటీసును ఇచ్చిన సీఐటీయూ



.ఆశా వర్కర్ల కు పారితోషికం వద్దు ఫిక్స్డ్ వేతనం కావాలని,ప్రతినెలా మొదటి వారం లో జీతాలు చెల్లించాలని కోరుతూ ఈ నెల 25 న కలెక్టరేట్ వద్ద ధర్నా,సెప్టెంబర్ 1 చలో కమిషనరేట్ (హైదరాబాద్) కు వెలుచున్నట్లు ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ)ఆధ్వర్యంలో రొంపేడు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం డాక్టరూ గారైన డా .కవిత కి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. అనంతరం సీఐటీయూ జిల్లా నాయకులు అబ్దుల్ నబీ, తాళ్లూరి కృష్ణ లు పాల్గొని మాట్లాడుతూ ప్రజారోగ్యం పరిరక్షణ కోసం క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న ఆశా వర్కర్లకు కనీస వేతనాలు ఇవ్వడం లేదని, వాళ్ళతో ప్రభుత్వం వెట్టిచాకిరి చేయిస్తున్నాదని వాపోయారు. వారి సమస్యల పరిష్కారం కోసం జరిగే కలెక్టరేట్ 25, వచ్చేనెల మొదటి తేదీన హైదరాబాద్ కమిషనరేట్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా లను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మల్లీశ్వరి,లక్ష్మీ,చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే

శనివారం 23 ఆగస్టు 2025

## షోయబుల్లాఖాన్ పోరాట పటిమ

## నేటి తరం జర్నలిస్టులకు మార్గదర్శకం

**టీయూడబ్ల్యూజే (ఐజేయు) కొత్తగూడ మండల అధ్యక్షులు షేక్ సల్మాన్**

**షోయబుల్లాఖాన్‌కు టీయూడబ్ల్యూజే(ఐజేయూ)నివాళి**



పోరాట పటిమ నేటి తరం జర్నలిస్టులకు మార్గదర్శకం అని టీయూడబ్ల్యూజే (ఐజేయు) కొత్తగూడ మండల అధ్యక్షులు షేక్ సల్మాన్ అన్నారు.శుక్రవారం కొత్తగూడ మండల కేంద్రంలో స్థానిక గ్రామపంచాయతీ ఆవరణంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ (టీయూడబ్ల్యూజే) ఐజేయు కొత్తగూడ మండల అధ్యక్షులు షేక్ సల్మాన్ ఆధ్వర్యంలో
తెలంగాణ మట్టిబిడ్డ, ప్రజల కోసం పనిచేసిన దేశభక్త జర్నలిస్టు,అక్షర అగ్ని కణం, షోయబుల్లాఖాన్ వర్ధంతిని నిర్వహించి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు షేక్ సల్మాన్ మాట్లాడుతూ..
నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాన్ని సైతం లెక్క చేయకుండా జర్నలిజానికి అంకితమైన షోయబుల్లాఖాన్ పోరాట పటిమ నేటి తరం జర్నలిస్టులకు స్ఫూర్తిదాయకమని కొనియాడుతూ నిజాం నావాబు ప్రజాకంటక పనులను వార్తల రూపంలో లోకానికి చాటిచెప్పిన షోయబుల్లాఖాన్ తన ప్రాంత విముక్తి కోసం కంకణబద్ధుడై పనిచేశారని, అందుకే తెలంగాణ సమాజం ఆయనను నిరంతరం గుర్తుచేసుకుంటూనే ఉంటుందని పేర్కొన్నారు... కార్యక్రమంలో ఐజేయూ జిల్లా నాయకులు జంగాల వినయ్ కుమార్, మహమ్మద్ అజ్మీర్, శెట్టి పరశురాములు, మండల ఉపాధ్యక్షులు గోగు విజయకుమార్, ప్రచార కార్యదర్శి తీగల ప్రేమ్ సాగర్,నరేష్, ముఖ్య సలహాదారులు బొజ్జ సునీల్, చాపల శ్రీనివాస్, నాంపల్లి రాజ్ కుమార్, తాటి సుదర్శన్, బిక్షపతి, దేవేందర్, ఏజాజ్ అలీ,వెంకటేశ్వర్లు, అశోక్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామ ప్రజలతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగించాలి

**మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్, (ఐపీఎస్)**

**గంగారాం, కొత్తగూడ పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ**








గ్రామ ప్రజలతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగించాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్, (ఐపీఎస్) అన్నారు.శుక్రవారం గంగారాం, కొత్తగూడ పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేసి ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను, రిసెప్షన్ రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్ మాట్లాడుతూ..అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి విధులు నిర్వర్తించాలని ఆయన సూచించారు. గ్రామాలకు సంబంధించిన విపిఓలు ప్రతి రెండు మూడు రోజులకు ఒకసారి గ్రామాలను సందర్శించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవాలని సూచించారు. వినాయక నవరాత్రుల సందర్భంగా విపిఓలు గ్రామాల్లో ఎన్ని మండపాలు ఏర్పాటయ్యాయో పూర్తి వివరాలు సేకరించి, మండప నిర్వాహకులు, కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు.గ్రామ ప్రజలతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగించాలని, పోలీస్ స్టేషన్లలో కేసుల కారణంగా నిలిపివున్న వాహనాలను త్వరగా గుర్తించి యజమానులకు అప్పగించాలని సంబంధిత ఎస్ఐలకు సూచించారు. బ్లూ కోల్ట్స్, పెట్రోల్ కార్ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, సీసీటీఎన్ఎస్ డేటాను ప్రతిరోజూ అప్‌డేట్ చేయాలని ఆదేశించారు.ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి, వారి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. ఇసుక అక్రమ రవాణా, జూదం, పిడిఎస్ బియ్యం దుర్వినియోగం, ఇతర అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కేసులు నమోదు చేయాలని సూచించారు.అలాగే ఉదయం, సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ పై దృష్టి పెట్టి, పాత నేరస్తులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గూడూరు సీఐ సూర్య ప్రకాష్,గంగారం, కొత్తగూడ ఎస్సైలు బి. రవికుమార్, రాజ్ కుమార్, కానిస్టేబుల్ లు నాగరాజు, ప్రశాంత్, కిషోర్, భరత్,స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంఘాల, విలేకరుల పేరున వసూళ్లకు

## పాల్పడుతున్న శ్యామ్, విజేందర్ లు రిమాండ్

విలేకరి,ప్రజా సంఘాల నేతల ముసుగుతో అడ్డగోలుగా వసూళ్లకు పాల్పడుతున్న ఇరువురిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించిన ఘటన తొర్రూర్ డివిజన్ కేంద్రంలో చోటుచేసుకుంది.
తొర్రూరు ఎస్సై జి. ఉపేందర్ తెలిపిన వివరాల మేరకు....
పెద్ద వంగరం మండలం కొరిపల్లి గ్రామానికి చెందిన వెలిశాల శ్యామ్, దంతాలపల్లి మండలం వేములపల్లి కి చెందిన పంతం విజేందర్ లు ఈజీ మనీకి అలవాటు పడి జట్టుగా ఏర్పడి దందాలకు తెర తీశారు. విలేకరులమని, ప్రజా సంఘాల నేతలమని చెప్పుకుంటూ పేరు మోసిన, కాసింత కాసులు సంపాదించుకున్న వారిని టార్గెట్ గా చేసుకొని బెదిరింపులకు పాల్పడుతున్నారు. తాజాగా మార్వాడి గో బ్యాక్ ఉద్యమం పేరిట స్థానిక విద్యాసంస్థల్లో డబ్బుల వసూళ్లకు తెర తీశారు.
ఈ క్రమంలో తొర్రూరులోని అభ్యాస పాఠశాల కరస్పాండెంట్ కేతిరెడ్డి నరేష్ రెడ్డిని డబ్బుల కోసం బెదిరించి కొంత మొత్తం వసూలు చేశారు. దానితో సంతృప్తి చెందకుండా పట్టణంలోని సిద్ధార్థ హై




స్కూల్, వికాస్ హై స్కూల్ , రత్న స్కూల్, సెయింట్ సేవియో, నలంద, లిటిల్ ఫ్లవర్ పాఠశాలల నిర్వాహకులను బెదిరించి డబ్బులు వసూలు చేశారు.డబ్బులు ఇవ్వకుంటే మీ పాఠశాలలను మూసి వేయించే అంతవరకు నిద్రపోమని బెదిరించారు. దీంతో హతాశులైన పాఠశాలల నిర్వహకులు పోలీసులను ఆశ్రయించారు. అభ్యాస పాఠశాల కరస్పాండెంట్ నరేష్ రెడ్డి పిర్యాదు మేరకు ఇరువురిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి

## నూతన రేషన్ కార్డులు మంజూరు

**దేశంలో ఎక్కడా లేనివిధంగా సన్నబియ్యం పథకం**

**ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ప్రభుత్వం**

**పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి**

**చేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు**

**సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

**రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా పనుల జాతర - 25,**

**కార్యక్రమం**



, కార్యక్రమంలో భాగంగా పనుల ప్రారంభోత్సవాలు, కొత్తగా చేపట్టే పనుల భూమి పూజా కార్యక్రమాలు, శుక్రవారం కొత్తగూడ, గంగారం మండల కేంద్రలలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన, చేసి హరితహారం కార్యక్రమంలో మొక్క నాటారు, అనంతరం గంగారం రైతు వేదికలో రేషన్ కార్డుల పంపిణీ చేశారు, కొత్తగూడ మండల కేంద్రంలో 12, లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడి కేంద్రానికి భూమి పూజ చేశారు.తిరుమలగండి - పూట్టల భూపతి గ్రామాల మధ్య 1,కొట్టి 60 లక్షలతో నిధులతో రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.గంగారం హాస్టల్ గుంపు, ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో మొక్క నాటి నీరు పోసారు.1, కోటి 50 లక్షల నిధులతో నిర్మించనున్న గంగారం మండలం ప్రజా పరిషత్ కార్యాలయ నూతన భవన్ నిర్మాణం కోసం భూమి పూజ చేసారు.గంగారం కేంద్రంలోనీ రైతు వేదికలో మండలానికి చెందిన (825) లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్టవ్యాప్తంగా పనుల జాతర - 25, కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్వహిస్తుందని, గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ, రైతు భరోసా, బీమా, పెట్టుబడి సహాయం, రుణమాఫీ వడ్డీలేని రుణాలు, 200 వందల యూనిట్ల ఉచిత విద్యుత్, మహ లక్ష్మీ పథకం అమలు, గృహ జ్యోతి పథకం కింద 500 లకే సబ్సిడీ గ్యాస్ పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు,
గతంలో రేషన్ కార్డులు పంపిణీ లేక ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారని, ప్రస్తుతం ఇందిరమ్మ ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు,
మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి వారి ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు బస్ లు, పెట్రోల్ పంపులు నిర్వహణ, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ, చేస్తుందన్నారు, గంగారం మండలంలో మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం సోలార్ ఉత్పత్తి, కోళ్ళ ఫామ్ హార్టికల్చర్ వ్యవసాయ, సహకార, గ్రామీణ ప్రాంతాల్లో దొరికే ఉత్పత్తుల వినియోగం పై తదితర రంగాల్లో ఉపాధి అవకాశలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, మంత్రి అన్నారు,రాష్ట్ర వ్యాప్తంగా యూరియా పంపిణీ కోసం కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి కొరత నివారణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, రెవెన్యూ డివిజనల్ అధికారినీ కృష్ణవేణి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జెడ్పి సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, డిఎసఓ ప్రేమ్ కుమార్, ఏడిఏ శ్రీనివాస్, సిడిపిఓ నిలోఫర్ అజ్మీ, తహసిల్దార్ బాల కృష్ణ, ఏంపిడిఓ మున్నార్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్, పంచాయతీ రాజ్, వీరభద్రం, విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు

## పాల్వంచలో అడ్డగోలుగా బిఆర్ఎస్ నేత

## ఫ్లెక్సీలు, కటౌట్

## అనుమతులున్నాయా?

## కార్పొరేషన్ కమిషనర్ మౌనం ఎందుకు

## పాల్వంచ పోలీసులకు పట్టింపు లేదా







: పాల్వంచలో ఎక్కడ చూసినా ఫ్లెక్సీలు, అడుగడుగునా కటౌట్లు బిఆర్ఎస్ నాయకుడి పుట్టినరోజు సందర్భంగా పాల్వంచ పట్టణంలో విచ్చలవిడిగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, కటౌట్ లు చూసి ప్రజలు ఇదేం చోద్యం అంటున్నారు. ఇష్టారీతిన ఫ్లెక్సీలను పెడుతున్నప్పటికి కార్పొరేషన్ అధికారులు పట్టించుకోకపోవడం ఏమిటంటు ప్రశ్నిస్తున్నారు. కార్పొరేషన్ కమిషనర్ బిఆర్ఎస్ నాయకులతో లోపాయకారి ఒప్పందం ఏమైనా చేసుకున్నారేమో అని బహిరంగంగా చర్చించుకున్నారు. దారిన పోయే ప్రతి ఒక్కరు పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, కటౌట్లు చూసి ఈ ఫ్లెక్సీ గోలేంటని చర్చించుకుంటున్నారు. వాహనదారులకు ఇబ్బంది కలిగించేలా ఫ్లెక్సీలు, కటౌట్ పెడితే పోలీసులు పట్టించుకోరా అంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు

## మానవత్వం చాటుకున్న ఫోటో %-%

## వీడియో గ్రాఫర్స్

**అనారోగ్యంతో మృతి చెందన సునీల్ కుటుంబానికి**

**10,000 రూపాయలు ఆర్థిక సహాయం**

**ఫోటో %-% వీడియో గ్రాఫర్స్ సంఘ నాయకులకు మండల ప్రజలు**

**అభినందనలు**



: మండల కేంద్రానికి చెందిన వేంపల్లి సందీప్ అనారోగ్యంతో మృతి చెందగా తన కుటుంబానికి మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల ఫోటో %-% వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అండగా నిలిచింది.సంఘం ఆధ్వర్యంలో 10,000 రూపాయల ఆర్థిక సహాయం ను . జిల్లా అధ్యక్షులు తోట సుభాష్, గౌరవాధ్యక్షులు దుంపటి లక్ష్మణ్ (రెడీన్ కలర్ ల్యాబ్) ఆధ్వర్యంలో కొత్తగూడ మండల ఫోటోగ్రాఫర్స్ బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా ఫోటో %-% వీడియో గ్రాఫర్స్ సంఘ నాయకులకు మండల ప్రజలు అభినందనలు తెలిపారు.

### ఎసిబి వలకు చిక్కిన వనస్థలిపురం సబ్ రిజిస్టర్

ఎసిబి వలకు సబ్ రిజిస్టర్ చిక్కారు. వివరాల్లోకి వెళితే.. వనస్థలిపురం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎసిబి అధికా రులు శుక్రవారం సోదాలు నిర్వహించారు. ఎసిబి డిఎస్పి ఆనంద్ తెలిపిన వివరాల ప్రకారం– తుర్కయాంజల్‌కు చెందిన ఓ వ్యక్తి తనకు ఉన్న 200 గజాల స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు సబ్ రిజిస్ట్రార్ రాజేశ్‌ను సంప్రదిం చాడు. ఈ సందర్భంగా ప్లాటు రిజిస్ట్రేషన్ కోసం రాజేశ్ రూ.1 లక్ష లంచం డిమాండ్ చేశాడు. తర్వాత చర్చల అనంతరం రూ.70 వేల వద్ద ఒప్పందం కుదిరింది.



# వయసును మరిపించి.. దీర్ఘాయువుకు బాటలు పరిచి..!

శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, పోషకాల గనిగా పేరొందిన మష్రూమ్స్ ఆరోగ్యానికి చేసే మేలు అంతా ఇంతా కాదు. మష్రూమ్స్‌లో ఔషధ గుణాలు పుష్కలంగా లభిస్తుండటంతో ఇవి ప్రపంచవ్యాప్తంగా అద్భుతమైన ఆహారంగా పేరొందాయి. వయసు మీదపడటం ద్వారా వచ్చే లక్షణాలను దీటుగా నిలువరించి వృద్ధాప్యాన్ని జాప్యం చేయడంలో మష్రూమ్స్ కీలకంగా పనిచేస్తాయని చెబుతున్నారు.ఏజింగ్‌కు అడ్డుకట్ట వేసి ఆరోగ్యానికి మేలు చేకూర్చే యాంటీఆక్సిడెంట్స్ వీటిలో లభిస్తాయి. వీటిని తరచూ తీసుకుంటే దీర్ఘాయువు చేకూరడంతో పాటు ఆరోగ్యంగా వయసు మీరే ప్రక్రియకు తోడ్పాటు అందిస్తాయి. రీషీ మష్రూమ్స్ అనే వెరైటీ పుట్టగొడుగులు ఆరోగ్యం, దీర్ఘాయువును అందిస్తుంది. అందుకే వీటిని దశాబ్ధాలుగా చైనా వైద్య ప్రక్రియల్లో వినియోగిస్తున్నారు.మష్రూమ్స్‌లో దీర్ఘాయువును ప్రేరేపించే ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయని, వాపు ప్రక్రియను నివారిస్తాయని 2021లో న్యూట్రిషన్ జర్నల్‌లో ప్రచురితమైన పరిశోధన వెల్లడించింది. మష్రూమ్స్ బీపీని తగ్గించడంతో పాటు మధుమేహ నియంత్రణ, కొవ్వును తగ్గించడం, మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, ప్రేవుల ఆరోగ్యాన్ని కాపాడటం వంటి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలకు ఉపకరిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

# హైడ్రేట్ అవ్వండి..



మనిషి శరీరంలో మూడింట్లో రెండు భాగాలు నీరే ఉంటుంది. ఇది తెలియని విషయం కాకపోయినా,చాలాసార్లు మర్చిపోయి నీళ్లు తాగడం తగ్గిస్తారు. దాంతో శరీరంలో నీటి శాతం తగ్గి రకరకాల సమస్యలు వస్తాయి. ఎండాకాలం అయినా, వానాకాలం అయినా.. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడం చాలా అవసరం. హైడ్రేషన్ అంటే శరీరంలో ద్రవాల స్థాయిలను సరిగ్గా ఉంచుకోవడం. హైడ్రేషన్ ఆరోగ్యాన్ని కాపాడితే, డీహైడ్రేషన్ మనిషిని అన్నివిధాలా కుంగదీస్తుంది.

**ఇవీ ప్రయోజనాలు**

బాడీ హైడ్రేటెడ్‌గా ఉంటే% శరీరంలో పోషకాల రవాణా, వ్యర్థాల తొలగింపు, జాయింట్ లూబ్రికేషన్, ఉష్ణోగ్రత నియంత్రణ వంటివి సక్రమంగా జరుగుతాయి.

హైడ్రేషన్ వల్ల ఆహారం సరిగ్గా జీర్ణమవ్వడంతో పాటు మలబద్ధకం సమస్యే రాదు. గ్యాస్, ఛాతీలో మంట లాంటివి దరి చేరవు.

శరీరంలో నీటిస్థాయిలు తగ్గితే, మెదడు పనితీరులో మార్పులు వస్తాయి. మతిమరుపు, మానసిక ఆందోళ పెరుగుతాయి.

శరీరంలో నీటి శాతం బాగుంటే, గుండె కొట్టుకునే వేగం నియంత్రణలో ఉంటుంది. అలాగే గుండె నుంచి రక్త ప్రసరణను బాగా జరుగుతుంది.

హైడ్రేషన్ చర్మాన్ని మాయిశ్చరైజ్ చేస్తూ, ఎలర్జీలను దూరం చేస్తుంది.

నీళ్లు సరిపడా తాగితే, అధిక బరువు సమస్య ఉండదు. బరువు తగ్గాలనుకునే వాళ్లు ఎప్పుడు శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవాలి.

హాయిగా ఉండండి..

**ఎప్పుడు ఏం చేయాలి?**

రోజు పొడవునా సరిపడా నీళ్లు తాగుతూనే ఉండాలి.

మూడుపూటలా నీటిశాతం ఎక్కువ ఉండే పండ్లు, కూరగాయాలు తీసుకోవాలి.

వ్యాయామం చేసినప్పుడు, వేడి వాతావరణంలో ఉన్నప్పుడు శరీరంలో నీటిస్థాయిలు తగ్గిపోతాయి. అలాంటప్పుడు మామూలు కంటే ఎక్కువ నీళ్లు తాగాలి.

**ఎవరు ఎంత తాగాలి?**

ఒక్కొక్కరికి ఒక్కోలా నీటి అవసరం ఉంటుంది. వాతావరణం, ఆరోగ్యం, శారీరక శ్రమను బట్టి ఒక్కొక్క శరీరాన్ని ఒక్కోలా హైడ్రేట్ చేయాలి. అలాగే స్త్రీ, పురుషుల్లోనూ నీటి అవసరం వేరుగా ఉంటుంది.

పురుషులు: రోజుకు దాదాపు 3.7 లీటర్ల (పదిహేనున్నర కప్పులు) నీళ్లు తీసుకోవాలి.

మహిళలు: రోజుకు దాదాపు 2.7 లీటర్ల (పదకొండున్నర కప్పులు) నీళ్లు తాగాలి.

**డీహైడ్రేషన్ లక్షణాలు**

శరీరంలో నీటి స్థాయిలు పడిపోయినప్పుడు వివిధ అనారోగ్య సమస్యలు పలకరిస్తాయి. ఆయా లక్షణాలు గుర్తించి వెంటనే నీళ్లు తాగాల్సి ఉంటుంది. దాహం వేయడం, నోరు, చర్మం తడారిపోవడం, తలనొప్పి, కళ్లు తిరగడం, ఏకాగ్రత లోపించడం, నోటి దుర్వాసన



**ఇవి పాటించండి**

ఎక్కడికి వెళ్లినా వెంట ఒక నీళ్ల బాటిల్ పెట్టుకుని, కొన్నికొన్ని తాగుతుండాలి.

దాహం వేసేవరకు ఆగకుండా అప్పుడప్పుడు నీళ్లు తాగాలి.ఉదయం లేవగానే, అలాగే రాత్రి నిద్రపోయే ముందూ మంచినీళ్లు తాగాలి.వాతావరణ ఉష్ణోగ్రతలను బట్టి తాగే నీటి శాతాన్ని పెంచుకోవాలి. అలాగని చలికాలంలో నీళ్లు తాగడం తగ్గించొద్దు.

వ్యాయామం, క్రీడల్లో చురుగ్గా ఉండేవాళ్లు, ఎలక్ట్రోలైట్స్ గల డ్రింక్స్ తాగడం మంచిది.

# కొవ్వు కరిగేందుకు ఏడు చిట్కాలు

మన శరీరంలో పేరుకుపోయిన కొవ్వును కరిగించుకునేందుకు మొదటగా అందరూ ఎంచుకునే మార్గం రన్నింగ్. లేదంటే జిమ్‌లో కసరత్తులు చేయడం. అయితే మనకు బాగా తెలిసిన ఇవి మాత్రమే కాదు, మరికొన్ని చిట్కాలు మన శరీరాన్ని ప్రతిరోజూ కొవ్వును కరిగించే యంత్రంగా మారుస్తాయి. అవేంటంటే..

**7-9 గంటల నిద్ర:** సరిపడా నిద్రలేకపోవడం వల్ల మన జీవక్రియ 20-30శాతానికి తగ్గిపోతుంది. దాంతోపాటు కొవ్వును నిల్వచేసే హార్మోన్లు పెరిగిపోతాయి. అందుకే కండరాలు బలంగా మారేందుకు, కొవ్వు పేరుకుపోకుండా ఉండేందుకు ప్రతిరోజు 7 నుంచి 9 గంటల నిద్ర తప్పనిసరి.

**8వేల అడుగులు:** ప్రతిరోజు 8000 అడుగులు ప్రశాంతంగా నడవడం వల్ల ఒత్తిడి లేకుండానే కొవ్వు కరుగుతుంది. అంటే ఈ నడకలో మరీ వేగం అక్కర్లేదన్నమాట.

**3-4 సార్లు వెయిట్ ట్రెనింగ్:** కండరాలు బలంగా ఉండేందుకు వారంలో 3-4సార్లు వెయిట్ ట్రెనింగ్ చేయడం వల్ల మనం విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు కూడా కేలరీలు ఖర్చవుతాయి. ఇది జీవక్రియకు ప్రయోజనాన్ని చేకూరుస్తుంది.





**ప్రొటీన్ ఫుడ్:** మనం ప్రతిరోజు ప్రొటీన్లు అధికంగా ఉండే భోజనాన్ని తీసుకోవాలి.ప్రొటీన్లలో30శాతం కేలరీలుజీవక్రియలోనే ఖర్చవుతా యి. ఇవ్వి కొవ్వును కరిగించేందుకు ఉపయోగకరంగా ఉంటాయి.

**నీళ్లు తాగండి:** భోజనం చేసేముందు నీళ్లు తాగడం వల్ల జీవక్రియ 30శాతం పెరుగుతుంది. దీనివల్ల అతిగా తినకుండా ఆకలి అదుపులో ఉంటుంది.

**ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్:** పది గంటల కాల వ్యవధిలో భోజనాలను పూర్తి చేయడం వల్ల శరీరంలో ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడుతుంది. దీనివల్ల కొవ్వు ఆక్సీకరణం జరిగి రోజంతా శక్తి సమతులంగా ఉంటుంది.

**చల్లటి నీటితో స్నానం:** చల్లటి నీటితో స్నానం చేయడం వల్ల శరీరంలో బ్రౌన్ ఫ్యాట్ యాక్టివేట్ అవుతుంది. ఫలితంగా కొన్ని గంటల పాటు కేలరీలు కరుగుతాయి.

# సైనసైటిస్‌కు స్వస్తి




**వాన చినుకులకు కొందరు మురిసిపోతారు. కానీ మరికొందరు భయపడతారు. వర్షంలో తడిస్తే ఆరోగ్య సమస్యలు ఎక్కడ వస్తాయోనని వారి బాధ. చలికి.. చల్లగాలికి.. వర్షానికి అలా వేధించే సమస్యే సైనసైటిస్. చూడడానికి చిన్న సమస్యగానే కనిపించినా ఇది ప్రమాదకరమైంది. దీనినెలా గుర్తించాలి? చికిత్స ఏంటి? తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి? తెలుసుకొని సైనస్‌కు స్వస్తి పలుకుదాం.ఆధునిక జీవనశైలి సైనసైటిస్ సమస్యను తీవ్రతరం చేస్తున్నది. ప్రతి పదిమందిలో ఐదుగురు సైనసైటిస్ సమస్యతో బాధపడుతున్నారు. వ్యాధి నిరోధక శక్తి లోపించడం కూడా దీనికి కారణం అవుతున్నది. వాతావరణంలో మార్పులు వస్తే కొందరు ఎక్కడ తమకు సైనసైటిస్ సమస్య వస్తుందేమోనని భయపడుతున్నారని చెప్తున్నారు సౌత్ కొరియాలోని యూనివర్సిటీ ఆఫ్ ఉల్సాన్ నిపుణులు. జీవనశైలి మార్చుకుంటే ఈ సమస్యను ప్రారంభంలోనే అధిగమించవచ్చు అని చెప్తున్నారు.**



సైనసైటిస్ అంటే?: కపాలంలో గాలితో నిండిన కుహరాన్ని సైనస్ అంటారు. మ్యూకస్ మెంబ్రేన్ అనే మెత్తటి పొరతో సైనస్ కప్పబడి పలుచటి ద్రవపదార్థాన్ని తయారుచేస్తుంది. ఇది మనం ఊపిరి పీల్చినప్పుడు శరీరంలోకి ప్రవేశించిన గాలికి సరైన ఉష్ణోగ్రత, తేమ కల్పిస్తుంది. కపాలంలోని ఎముకల్లో గాలి ఉండడం వల్ల వాటి బరువు తగ్గించడంలో క్రియాశీలకంగా పనిచేస్తుంది. అంతేకాదు.. మనం మాట్లాడినప్పుడు శబ్దం రావడానికి కూడా ఇది ఉపయోగపడుతుంది. కొన్నిసార్లు ఎలాంటి పొర అడ్డులేకుండా సైనస్ నేరుగా ముక్కు రంధ్రంలోకి తెరుచుకుంటుంది. ఆ సమయంలో స్రవించిన స్రావాలు వాటి మార్గంలో అడ్డుపడటం వల్ల శ్వాస సమస్యలు ఏర్పడుతాయి. దీనినే సైనసైటిస్ అంటారు.

**లక్షణాలు** : తలనొప్పి, ముక్కు దిబ్బడ, నీరు కారడం, దగ్గు, జలుబు సైనసైటిస్ లక్షణాలు. వాతావరణం మారినప్పుడల్లా వైరస్, బాక్టీరియా, ఇన్ఫెక్షన్ల వల్ల సైనసైటిస్ వస్తుంటుంది.

ఎన్ని రకాలు? : సింపుల్‌గా చెప్పాలంటే కళ్లు, ముక్కు, పక్కభాగం ఎముకల్లో ఉండే సన్నని గాలితో నిండిన సైనస్ భాగం ఇన్ఫెక్షన్లతో వాచిపోవడాన్ని సైనసైటిస్ అంటారు. దీనిలో ఫ్రాంటల్, పారానాసల్, ఎత్మొయిటల్, యాగ్జిలరీ, స్ఫినాయిడల్ వంటి రకాలు ఉన్నాయి. కానీ ముఖ్యంగా వీటిని మూడు రకాలుగా చెప్తారు. ఒక్కో దశలో ఒక్కో రకమైన తీవ్రతతో ఉంటుంది.

1. **అక్యూట్ సైనసైటిస్**
2. **సబ్ అక్యూట్ సైనసైటిస్**
3. **క్రానిక్ సైనసైటిస్**

అక్యూట్ సైనసైటిస్ వారం రోజులుంటుంది. సబ్ అక్యూట్ 4-8 వారాలుంటుంది. క్రానిక్‌ను దీర్ఘకాలిక సైనసైటిస్ అంటారు. ఇది 8-10 వారాలు బాధిస్తుంది. ఇండియాలో కన్నా అమెరికాలో సైనసైటిస్ సమస్యలు ఎక్కువ అని సర్వేలు చెప్తున్నాయి. 2.4 లక్షల మంది అమెరికన్లు సైనసైటిస్‌తో బాధపడుతున్నారట. వ్యాధిని తేలికగా తీసుకోవడమే వ్యాధి తీవ్రతకు కారణంగా చెప్పుకోవచ్చు. ఆపరేషన్ చేసినా కూడా సరైన జీవనశైలి లేకపోతే ఈ సమస్య మళ్లీ వచ్చే ప్రమాదం ఉంది.

ఎలాంటి సమస్యలు?: సైనసైటిస్ వల్ల సైనస్ భాగంలో తీవ్రమైన ఒత్తిడి, నొప్పి కలుగుతాయి. చీముతో కూడిన స్రావాలు ముక్కు నుంచి బయటకు వస్తాయి. ముక్కు దిబ్బడగా ఉంటుంది. ముక్కులో ఇన్ఫెక్షన్లు మొదలవుతాయి. కొన్నిసార్లు సూక్ష్మజీవులు ఎక్కువగా ఉన్న నీళ్లలో ఈత కొట్టడం వల్ల అవి సైనస్‌లోకి ప్రవేశించి వ్యాధిని కలిగిస్తాయి. స్విమ్మింగ్ పూల్స్‌లో క్లోరిన్ ఎక్కువగా ఉంటే కూడా ఆ గాలి ముక్కు రంధ్రాల ద్వారా సైనస్‌లోకి చేరి మ్యూకస్ మెంబ్రేన్ వాచిపోతుంది. దంతాలలో వచ్చే ఇన్‌ఫెక్షన్ వల్ల కూడా సైనస్ సమస్యలు వస్తాయి. దీర్ఘకాలికంగా సైనసైటిస్ వ్యాధితో బాధపడే వారు కనురెప్పల వాపు, కనుగుడ్లు పక్కకు జరిగి ఉండటం, కన్ను నరం దెబ్బతిన్నపుడు చూపు కోల్పోవడం, వాసన తెలియక పోవడం, తరచూ జ్వరం రావడం, ఎదుగుదల లోపాలు వంటి సమస్యలు వస్తాయి.

ఇతర సమస్యలూ కారణమే: వేరే ఇతర ఆరోగ్య సమస్యలు ఉంటే వాటి వల్ల కూడా సైనసైటిస్ సోకుతుంది. పుష్టికరమైన ఆహారం తీసుకోకపోవడం, చికెన్ పాక్స్, కోరింత దగ్గు, డయాబెటీస్ సమస్యలు ఉన్నట్లయితే సైనసైటిస్ వస్తుంది. చాలా కేసుల్లో సైనసైటిస్ వైరల్ ఇన్‌ఫెక్షన్‌గా మారుతుంది. తర్వాత బాక్టీరియా చేరి సైనస్ సమస్యగా మారుతుంది. ఈ హానికర సూక్ష్మజీవుల్లో స్ట్రెప్టోకోకస్ న్యుమోనియా, హీమోఫిలస్ ఇన్‌ఫ్లూయెంజా, స్టెఫైలోకోకస్ ఆర్‌ఈయస్ వంటి వాటివల్ల కూడా సైనసైటిస్ సమస్య వస్తుంది. మ్యూకోసల్ మెంబ్రేన్, సైనస్ ఎముకల మీద కూడా ప్రభావం వల్ల.. దంతాలకు ఉన్న అంటు సైనస్‌లకు వ్యాపించడం వల్ల సైనసైటిస్ సమస్య వస్తుంది.వ్యాధి నిర్ధారణ: ముఖం భారంగా ఉండటం, తలనొప్పి, గొంతులోకి ద్రవం కారటం, చెవిలో చీము పట్టడం, కోపం, మానసిక స్థైర్యం కోల్పోవటం, అలసట, విసుగు, పనిపై శ్రద్ధ లేకపోవటం వంటి లక్షణాలు వరుస క్రమంలో ఉంటే సైనసైటిస్‌గా గుర్తించాలి. దీనిని సీటీ స్కానింగ్, ఎక్స్‌రే ద్వారా నిర్ధారిస్తారు.

**కారణమేంటి?**

సైనస్‌లో సరైన వెంటిలేషన్ లేకపోవడం ముఖ్య కారణం. సాధారణంగా సైనస్‌లో మ్యూకస్ ద్రవాలు సీలియరీ మూమెంట్ వల్ల ఆస్టియాను చేరి అక్కడ నుంచి ముక్కు రంధ్రాల్లోకి చేరుతాయి. ఇది జరగకుండా సైనస్‌లో తయారయ్యే పదార్థాలు నిల్వ ఉండి విధులకు ఆటంకం కలిగిస్తాయి. ముఖ్యంగా నాసికా కవచం, స్ఫుటం నిర్మాణంలో తేడాలు ఏర్పడతాయి. కొందరికి ముక్కులోని ద్రవాల చిక్కదనం వల్ల కూడా ఈ సమస్య వస్తుంది. ఒకసారి సైనసైటిస్ వచ్చి మ్యూకోసా దెబ్బతింటే పదే పదే వచ్చే అవకాశాలు ఉన్నాయి. వాతావరణం తేమగా, చల్లగా ఉన్నప్పుడు వాటి ప్రభావం వల్ల సైనసైటిస్ వస్తుంది.

**చికిత్స:** అమాక్సిసిల్లిన్ లేదా ఆంపిసిల్లీన్ మందులు ఇవ్వవచ్చు. ఓరల్ డ్రిక్సోరాల్, డిమెటాప్ మందులతో కూడా తగ్గుతుంది. స్టీమ్‌ను పీల్చుకొనుట ద్వారా హీట్‌ను కలిగించుట ద్వారా ముక్కు నుంచి స్రావాలు బయటకు రప్పించి ఉపశమనం కలిగించవచ్చు. నాసల్ స్ప్రేలు కొంతవరకు ఉపశమనాన్ని కలిగిస్తాయి. మందులకు తగ్గకపోతే మాత్రం శస్త్రచికిత్స ద్వారా సైనస్‌కు కారణమైన దుర్మాంసాన్ని తొలగించవచ్చు.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

- ఎలర్జీ కలిగించే వస్తువులను దూరంగా ఉంచాలి.
- తగిన పోషకాహారం తీసుకోవాలి. వ్యాయామం చేయాలి. తగినంత విశ్రాంతి తీసుకోవాలి. వ్యాధి నిరోధక శక్తి పెంపొందించుకోవాలి.
- శ్వాసకోశ అంటువ్యాధులతో బాధపడుతూ ఉన్న వ్యక్తులకు దూరంగా ఉండాలి.
- శ్వాసకోశ వెలుపలి భాగాల్లో అంటు 7- 10 రోజుల కంటే ఎక్కువ ఉండకుండా చూసుకోవాలి.
- ముక్కు నుండి వచ్చే స్రావాల రంగు మారినా లేదా చెడు వాసన వస్తున్నా డాక్టర్‌ను సంప్రదించాలి.
- టాన్సిలైటిస్‌తో బాదపడుతున్నవారు వెంటనే ఈఎన్‌టీ నిపుణులను సంప్రదించాలి.